లోపమున్నను పనికిరానివిగా చెప్పియున్నవి గనుక పైన
హరించిన తొమ్మిది దోషములైనను కనిపెట్టి ముహూ
ము స్ఫుటము చేయుదగును.

## ముహూర్త స్ఫుటము


ఇదివరలో చెప్పిన పంచాంగశుద్ధి దినమున యజమాని
చంద్రతారాబలములు కలిసివచ్చినయెడల యేర్పాటుచేసి
న లగ్నమునకు కేంద్రకోణములయందు శుభులున్న ౩-౬-
౧౧ స్థానములయందు క్రూరగ్రహములుండజూచి పంచక
రహితము చేసి లగ్నస్ఫుటము చేయుదగును. నక్షత్రత్యాజ్య

ఘము అనగా వర్జము లగ్నత్యాజ్యములంటకుండగ ముందు గమనించుకొని పుష్కరాంశకు యెన్నిఘడియ లెన్నివిఘడియలగునో యాకాలము స్థిరపరచి (ఘంటలుకట్టి)న ముహూర్త మేర్పడును.

పూర్వపుదివసపు సూర్యోదయాదినుంచి నేటిదినం సూర్యోదయాదివరకు ౬౦ ఘడియలలో ౧౨ రాసులును నడుచుచుండును. ఉత్తరాయనమున దినప్రమాణము హెచ్చును. దక్షిణాయనమున తగ్గుచూ ౩౨ ఘడియలు మొదలు ౩౨-౩౦ ఘడియలవరకు పంచాంగమున చూపబడును యనేక పంచాంగములలో సూర్యోదయాస్తమయ ఘంటలును చూపబడియుండును. లేనిచో యీగ్రంథపు ప్రకీర్ణ భాగలో చూపించబడిన పథకము వాడుకొన వచ్చును. సూర్యుడున్న రాశి-యు దయ రాశి దానిలోనిత్యము రాశి ప్రమాణమునుబట్టి యనగా మేష రాశికి ౪ ఘడియల ప్రమాణము గనుక సూర్యుడు మేష రాశియందుండగా నిత్యమున్న ౮ విఘడియలు భుక్తమగుచుండును. కర్కాటక రాశికి ౫౪ ఘడియలు గాన సూర్యుడు కటకమునందుండగా నిత్యమున్న ౧౧ విఘడియలు భుక్తమగుచుండును. యీ రీతిని ౮నుంచి ౧౧ ఘడియలకాలము నిత్యము భుక్తమగుచుండును. గనుక తామేర్పరచదలంచిన ముహూర్తమున

సకాలమునకు యెన్నిఘడియలు విఘడియలు భుక్తముగా నున్నది తెలుసుకొనుటకై ఉదయరాశికి (యెంతకాలము భుక్తమయి) యెంతకాలము భుక్తముకావలసియున్నది పంచాంగమున చూచుకొని యక్కడనుండి పంచకరహితమగు లగ్నమువరకు ఘడియలుకట్టగా పుష్కరాంశవరకు లగ్న స్ఫుటముకాగలదు. యీకాలము మించనివ్వక సాధ్యమైనంతవర్లలో చేయవలశిన తంత్రములను తగ్గించియైన తలంచిన శుభకార్యము సకాలమునకు ముగించవలయును.

ఉ॥ ఉదయలగ్నం వృషభం ౨ ఘడియలు భుక్తమై పోయినది. ౨౪ ఘడియలు భుక్తముకావలసియున్నది. యేర్పరచుకు లగ్నం కటకము కటకరాశికి పుష్కరభాగ ౭వదియనగా ౧ ఘడియ ౧౭ విఘడియలు గనుక వృషభము ౨౪ మిధునము ౫౧ కటకము ౧-౧౭లు కలిపిన ౯ ఘడియల ౨ విఘడియలగుచున్నది. గాన సూర్యోదయాది ౯ ఘడియల ౨ విఘడియలకు లగ్నస్ఫుటమగును.




సూర్యుడు వృషభ రాశిలోనున్నందున ఉదయలగ్నం వృషభము అందులో ౨ ఘడియలు భుక్తమయి ౨-౩౦ నిలువయున్నవి. మిధునము ౫-౧౫ నున్న కటకములో పుష్కరాంశ ౧.

౧౭ ఘటికలు గాన మొత్తం ౨-౩౦+౫-౧౫+౧-౧౭= ౯-౧౭ ఘటికలకు మహార్ణ్యస్ఫుటమని యెఱుంగునది.

## సౌరమానపు విశేషములు

మాసనామములు చిత్రి-వైయ్యాశి-ఆని-ఆడి-అవణి పెరటాశి-అల్పిశి-కార్తికి-మార్గళి-తై-మాసి-పంగుని యను సౌరమాసముల నేరొంవరు. మేష-వృషభ-మిథున-క ర్కాటక-సింహ-కన్య-తుల-వృశ్చిక-ధనస్సు-మకర-కుం భ-మీన మాసములని వాడుచున్నారు. యిసూర్యుడే గాశియనున్న యారాశినామముగా తెలియదగును.

## శుభకార్యానుకూల మాసములు.

చిత్రి-వైయ్యాశి-ఆని-ఆవని-అల్పశి-కార్తికి-తై-పంగునియను (౮) యెనిమిదిమాసములలో శుభకార్యములను జేయుదురు. తక్కిన ఆడి-పెరటాశి-మార్గళి-మాసియను (౪) మాసములును చాంద్రమానులకు ఆషాడ-భాద్రపద-ఆశ్వీజ-పుష్య మాసములవలె శుభకార్యములను జేయరు.

చాంద్రమానులకు నక్షత్ర త్యాజ్యమనగా వర్జసమయము యెటువంటిదియో సౌరమానులకు రాహుకాలము

ట్టిది గనుక వారికి యేలగ్నమునకైనను (పగలు). రాహు
కాల ముంటుండగ ముహూర్త మేర్పాటు చేయనగును.
రాహుకాల గుళికకాలములను ప్రకీర్ణ భాగలో చూపబ
డుచున్నవి.

## విశేషములు

చాంద్రమానులకును, సౌరమానులకును మాసభేద
ము రాహుకాలపు పట్టింపుతప్ప తక్కినవిషయములన్ని
యును యిద్దరకుసమానము వర్జ్యకాలముతో. వారికిపట్టిం
పులేదు. తక్కినసర్వవిషయములలో యేమాత్రమును భే
దములేదు.

ఇటుల
లగ్నసర్వస్వము లేక ముహూర్తనిధి
యనుయీముహూర్తగ్రంథమున
సమ్మెట రంగయ్యనాయునిచే
యాంధ్రపదములు వ్రాయ
బడిన సౌజ్ఞభాగ
సంపూర్ణము

# ముహూర్తభాగ.

సర్వముహూర్తములలో అభిజిద్గోధూళికములనుసాఢతేను ముహూర్తములని పశ్చిమదేశీయులు వాడుకొనునవి యును సర్వసమ్మతముగా అన్ని దేశములయందును శ్రేష్ఠములైనవని వాడుకగానున్నవి. వాటిని ముందుగావిచారించి తక్కినవాటిని పర్యాయరీతిని విచారించెదము.

## అభిజిద్గోధూళిక ముహూర్తములు.

అభిజిన్ముహూర్తమనగా సూర్యుడున్న రాశినుంచి నాలుగవది (గాని) సూర్యుడున్న రాశిలో యెన్నిభాగలు చెల్లిపోయినవో యన్నిభాగలు చతుర్ధరాశియందు పోనిచ్చి, సర్వశుభకార్యములు (నిరాంతకముగా) యెట్టియాక్షేపణ లేకుండా నెరవేర్చవచ్చును. గాని ఉపనయన కార్యమునకు పనికిరాదు. మిక్కిలినిందితము కారణమావిషయములో చూపబడును.

ఉ॥ సూర్యుడు మేషరాశియందున్న కటకరాశి అభిజిన్ముహూర్తమని చెప్పబడును గాని మేషరాశిలో యేదినమున యెన్నిఘుడియ లెన్నివిఘుడియలు చెల్లిపోయినది తె

లసి కటక రాశియందున్న సన్నిధుషియు లన్నివిధుషియులు పొందిన పూర్ణఫలమగును.

గోధూళిక ముహూర్తమున సూర్యుడున్న రాశినుండి యేడవది యగుయభిజిన్ముహూర్తము వతు శ్రేష్ఠత్వమును పొందలేదు. శూద్రాదులకే చెప్పిరిగాని తక్కినవారికి పనికిరానిదిగా చెప్పియున్నది.

ఉ॥ సూర్యుడు మిధునరాశియందున్న యేడవరాశియైన ధనస్సు గోధూళిక లగ్నమనబడునుగాని సూర్యాస్తమయముగా నివ్వక శుభకార్యము ముగించుట శుభము.

అభిజిన్ముహూర్తమే సర్వశుభకార్యములకు శ్రేయస్కరమైనదని చెప్పగా తక్కిన ముహూర్తములన్నియు యేలయని చదువగలడుగవచ్చును. పెద్దలంతటితో నిలుపక యితరవిశేషములను జ్యోతిషమున జూపించిరి గనుక నవియును మేమిందు పొందు పరచెదము.

## మూడున్నర ముహూర్తములు.

---

నాడేటిను ముహూర్తములని పశ్చిమదేశ ప్రాంత్యము న లగ్ననక్షత్ర దోషములనెంచక యే యనేక శుభకార్యములు చేయుచున్నారు. యీమధ్యదేశమున మిక్కిలి వాడుక లేకపోయినను సమ్మతముగానే యనేక శుభకార్యములు

జరుగుచున్నవి. ఉపనయన కార్యము సూత్రము చేయుట లేదు. గాన యవియీక్రింద నుదహరించ బడుచున్నవి.

చైత్రశుద్ధపాడ్యమి అనగా సంవత్సరాది అరమహూర్తము
అక్షతృతీయ అనగా (నిజ) వైశాఖ శుద్ధతదియ
వసంతపంచమి అనగా మాఘ శుద్ధపంచమి
విజయదశమి అనగా (నిజ) ఆశ్వీజ శుద్ధదశమి
యీవిజయదశమి శ్రవణయుక్తమైన మిక్కిలి శ్రేష్ఠము.

## ఉపనయన-వివాహ-వాస్తు-యాత్ర-ముహూర్తములకు చూడదగిన విశేషాంశములు

జ్యోతిషమున జూపబడిన సర్వముహూర్తములలో ఉపనయన వివాహ-వాస్తు-యాత్రాదులకు చూడదగినయంశములు పెక్కు. వాటినిముందు గమనించి లగ్నము లేర్పాటు చేయవలసియుండును. గనుక ఒక్కొకయంశమును ముందుగా విచారింతము.

## ఉపనయనము

ఉపనయన లగ్నమునకు కొన్ని నిర్బంధములు గలవు. వాటినన్నింటిని గమనించి గుణాధిక్యమునే చూడవలయును

గాని దోషములని యెంచిన ముహూర్తము కుదురుట దుర్లభము. ఆనిర్బంధములెవ్వియన.

౧ ఉత్తరాయన (మునమాఘాదిపంచక)మే యుండవలయును.

౨ బ్రాహ్మణులకు అష్టను సం॥ క్షత్రియులకు ౧౧ వసం॥ వైశ్యులకు ౧౨వ సం॥ ప్రశస్తము.

౩ ఇట్టివయస్సున బృహస్పతి జన్మ ద్వాదశ అష్టమ స్థానములయందున్నప్పటికి శాంతివలన శుభుడగును ఐతె రవయస్సున గురువు మంచివాడైనను శుభుడుగాడు గనుక గురువుయొక్క శుభత్వమునే చూడవలయును.

౪ బృహస్పతి-ధనుస్సు-కటక-మీనరాసుల యందుండవలెను లేదా నాంశములయందున్న వానిగాజూచి ముహూర్తము చూడనగును. అంశల విషయం స్వాజ్ఞభాగలో చూడవలెను.

౫ బృహస్పతి నెలవు ౪-౮-౩-౧౦-౧ ఇట నున్నను స్వోచ్చయందైనను స్వక్షేత్ర మిత్రక్షేత్ర మూలత్రికోణములయందుండ జూడవలయును.

౬ శుక్లపక్షపు విదియ నుంచి బహుళపంచమీలలోగా అనధ్యాయ దినముగాకుండగ చూడవలెను. అనధ్యాయ దినములు పంచాంగమున చూపియుండును.

౭ శుభగ్రహములు కేంద్రస్థానమునుండి క్రూరులు ౩-౬-౧౧ట వుండినను కుజ శనులు ౧౨ట-౮ట నుండ కూడదు

౮. సుహూర్తమునకు ౧౨ట వుండు రవిని శని తన యెద్దృష్టిచే నైనను జూచినయడల విద్యావిహీనునిగా జేయును

౯ చంద్రుడెంత శుభుడై బలిష్టుడైనను ఉపనయన లగ్నమందుండిన యనేకమార్గముల వటువునకు నష్టముగలిగించును గనుక కూడదు.

౧౦ వటువుయొక్క జన్మరాశికి ౮వ లగ్నము కూడదు నైధనతార ౮ట ౧౨ట చంద్రుడు కూడదు.

౧౧ ఉపనయన లగ్నమునకు నాలుగు కేంద్రములలోనున్న క్రూరగ్రహముండ గూడదు.

౧౨ ఉపనయన లగ్నమునకు ౧౨ట నుండు రవిని కుజుడుచూచిన తండ్రినేత్రములకు హానిగలుగును.

౧౩ అష్టమస్థానముననున్న శుభపాపగ్రహము లెవ్వియును వటువునకు క్షేమమునివ్వవు. శుభగ్రహము తండ్రినిచంపును. క్రూరగ్రహము వటువునుజంపును. గానయష్టమస్థానము గ్రహరహితముగా నుండవలెను.

ఇక్కడ నే సామాన్యవిషయము లితరముహూర్తములలో వివరించబడును. యక్కడ చూచుకొనదగును.

# వివాహము

వివాహమునకు యానుకూలపడదగిన ౧౨ కూటములలో గ్రహమైత్రం రాశికూటం నాడీకూటం గణకూటం యోనికూటములు మిక్కిలి యావశ్యకమైనవి. మైనను బ్రాహ్మణులకు గ్రహమైత్రియును క్షత్రియులకు గణకూటమును వైశ్యులకు స్త్రీదీర్ఘమును శూద్రులకు యోనికూటమున్ను మిక్కిలి ముఖ్యములైనవి గనుక యివిమాత్రమె విచారించెదను.

౧ గ్రహమైత్రం॥ వధూవరుల రాశ్యధిపతులు మిత్రులయినయెడల శ్రేష్ఠము. సమమైన మధ్యమము శత్రువులయి నమృతిప్రదముగాన శత్రుత్వముగూడదు.

౨ రాశికూటం॥ స్త్రీ రాశికి పురుష రాశి ౭-౮-౯-౧౦-౧౧-౧౨ అయైన పురుష రాశికి స్త్రీ రాశి ౨-౩-౪-౫-౬-౭ మైన శుభము లేనియెడల యశుభము.

౩ నాడీకూటం॥ యేనక్షత్రమే నాడియైనది సౌజ్ఞభాగలో తెలిపియున్నది వధూవరుల నాడిఏకటయైన మృతిప్రదముగును గానకూడదు.

౪ గణకూటం॥ యేనక్షత్రమే గణమైనది సౌజ్ఞభాగలో తెలిపియున్నది గనుక స్త్రీగణము రాక్షసగణము గా

కుండగ మూడవలయును కేవలము కలహప్రదము స్త్రీ పురుషు లగణమొక్కటైనైన శుభమేయగును.

౫ యోనికూటం॥ యేనక్షత్రమే జాతియోనియైనది సౌజ్ఞభాగలో తెలిపియున్నది గాన వైరయోనికాకూడదు

ఉ॥ ఆవు పులి॥ సింహము యేనుగ॥ పాము ముంగి॥ మేక కోతి॥ పిల్లి యెలుక॥ గుర్రము దున్న॥ కుక్క- లేడి॥ యిత్యాదులు

౬ స్త్రీదీర్ఘం॥ స్త్రీనక్షత్రమాదిగా పురుషనక్షత్ర మువరకు నెంచగా తొమ్మిది నక్షత్రములలోనుండిన కూడదు. రెండవ తొమ్మిదిలోనున్న మధ్యమము మూడవ తొమ్మిదిలోనున్న శుభము లేదా వీరిద్దరి నక్షత్రములు గరటి పైనుండినను శుభమెయగును. రాశికూటము గ్రహమైత్రము కలసి వచ్చినయడల దీనిదోషము తోసివేయ వచ్చును.

౭ పాదభేదము॥ స్వర్ణ రజిత తామ్ర లోహపాదములుగా యశ్విన్యాది తారలు సౌజ్ఞభాగలో చూపబడియున్నవి. వధూవరులకుగాని అత్తమామలకుగాని యితరముఖ్యులకుగాని పనికిరానిపాదము లోహపాదము వంశమునకునష్టము యేకపాదమైన యాత్రేపణ లేదు.

ఈపైనజెప్పబడిన పొంతనము లెవ్వియు కలిశిరాని

యెడల కన్యకు నామాంతర మనగా మారు పేరు బెట్టి పొంతనములు చూచుకొనదగును. యీవిషయం సౌజ్ఞభాగలో చెప్పబడియున్నది. తక్కిన సామాన్య విషయములితర ముహూర్తములతో పాటు వివరించబడును.

## వాస్తు

వాస్తువనగా యిల్లుకట్టుటకు తగినయంశములను దెలిపెడు గ్రంధము ముహూర్తము మాత్రమిక్కడ విచారితము యిందువివరించని గృహవిషయములు వాస్తుగ్రంథమున జూడనొప్పును.

౧ చైత్ర-వైశాఖ-శ్రావణ-కార్తిక-మాఘ-ఫాల్గుణ మాసములు శ్రేష్ఠము అయినను సూర్యుడు స్థిరరాసులయిన వృషభ సింహ వృశ్చిక కుంభముల యందుండగా గృహము ప్రారంభి[illegible] చర

యుక్తమియైనను [illegible]
లగ్నమున వెళ్లిన శుభ మేయగును.

## ముహూర్తములు.

---

ఈక్రింద నుదహరించబడు సర్వముహూర్తములలో యనేకము లగ్నమవశ్యము లేకయే పంచాంగ శుద్ధిదినమున కార్యము నెరవేర్పబడుచున్నవి. తక్కినచిన్న భాగము లగ్నమవశ్యముగా చూడవలయును. గనుక ముందుగా లగ్నావశ్యతగల యంశములతో ప్రారంభించి లగ్నావశ్యత లేనివాటిని పిమ్మట వివరించబడును.

శుభగ్రహములు కేంద్రకోణములనుండను క్రూరగ్రహములు ౩-౬-౧౧ంట నుండజూచి ౬ంట శుక్రుడును ౮ంట కుజుడును ౬-౮-౧౨ంట చంద్రుడును లగ్నమునకు లేకుండగజూచుట మిక్కిలియవశ్యము గనుక యన్నిముహూర్తములకును వేరువేరుగా జెప్పనవశ్యములేకుండగ యిక్కడనొక్కచో చెప్పబడియె ప్రతిలగ్నమును యీరీతుననచూచునది ఇందులేని చిన్నవిషయముల విచారించవలసివొచ్చిన-పంచాంగశుద్ధి దినమేచాలును.

ఉదాహరణచక్రములు

| | | | |
|---|---|---|---|
| | ల గు | | కు |
| ర | మిక్కిలి శ్రేష్టము. | | |
| బు శు | | | చం |
| | రా | | శ |

లగ్న కేంద్రమునగురుపును ౧౦వ కేంద్రమున బుధశుక్రులును శుభులు ౩ట కుజుడు ౬టశని ౧౧ట రవిక్రూరులు శుభమునిత్తురు. కోణమున యనగా ౫ట చంద్రుడు శుభుడు యున్నియును శుభము లేగనుక మిక్కిలిశ్రేష్టమైన లగ్నము యిందు చంద్రుడు ౫టవుండక ౬టనుండిన తక్కిన శుభత్వములన్నియు నిరర్థకములు.

| | | | |
|---|---|---|---|
| | ల | శ | |
| కు చం | శ్రేష్టము | | గు |
| | | | |
| | | శు | ర బు |

లగ్నమునకు ౪ట గురువు శుభుడు॥ ౭వచోట వివాహ జామిత్రమై శుక్రుడుండుట సామాన్యము ౩ట శని ౬ట రవి ౧౧ట కుజుడు మంచివారు చంద్రునితో గ్రహముండుటసామాన్య

ము గనుక వైచక్రమునకన్న యీచక్రము సామాన్యమైనది గాన శ్రేష్టమని చెప్పబడినది ఉట చంద్రుకుంకిన తక్కిన శ్రేష్టత్వము నిరర్థకము.

| | | | |
|---|---|---|---|
| | ర | బు శు | |
| శ | లాట కుజుడు | | చం |
| ల | | | కు |
| | | | గు |

లగ్నమునకు కోణస్థానమైనకన్యారాశియందు గురుడును కోణస్థానమైన వృషభమందు బుధ శుక్రులును చంద్రుడు స్వక్షేత్రమైనకటకమునయున్నను కుజుడు లాట సింహమున నున్నాడు గాన కూడదు. యీలగ్నము పెట్టరాదు.

| | | | |
|---|---|---|---|
| బు | ర | | శు |
| | ఉట | | రా |
| ల | శుక్రుడు | | గు |
| చం | | శ | కు |

లగ్నమునకు ఉట శుక్రుండరాదు దానికితోడు చంద్రుడు ౧౨ట నున్నవాడు శుభగ్రహములు కేంద్రములలో లేవు క్రూరగ్రహములు ౩ట ౧౧ట లేరు. గాన యిటువంటి లగ్నమును తలంచరాదు. మిక్కిలి కీడుసంభవించును.

## శంకుస్థాపన

శు ౩-౫-౭-౧౦-౧౧-౧౩ పూర్ణిమ బ ౨-౩-౫-౭-౧౦ తిథులును బుధ-గురు-శుక్రవారములును మృగ-హ-రే-రో-అనూ-ఉష-పుష్య-శ్ర-పున-ధ-శత-అశ్వి-స్వాతి నక్షత్రములును మేష-వృష-కట-సింహ-తుల-వృశ్చి కుంభ లగ్నములు శుభము లగ్నమునకు ౮వ యిల్లు గ్రహరహితముగా నుండవలయును.

## స్తంభప్రతిష్ఠ.

శు ౨-౩-౫-౭-౧౦-౧౩ పూర్ణిమ, బ ౨-౩-౫-౭-౧౧ తిథులును బుధ గురు శుక్ర సోమవారములును హస్త-రే-మృగ-అశ్వి-శ-ధ-పుష్య-శ్ర-పున-చి-రో-అనూ ఉత్త-ఉషా-ఉభా-నక్షత్రములును వృష-సింహ-వృశ్చి-కుంభలగ్నములును శుభము లగ్నమునకు ౮వ ౧౨వ యిండ్లు గ్రహరహితముగా నుండవలయును.

## గృహప్రవేశము

శు ౩-౫-౭-౧౦ పూర్ణిమ బ ౨-౩-౫-౭-౧౦ తిథులును బుధ గురు శుక్ర సోమవారములును మృ-హ-రే

రో, అనూ, ఉఫ, పుష్య, శ్ర, పున, ధ, శ, అశ్వి, స్వాతి నక్షత్రములును వృష, సింహ, వృశ్చి, కుంభ లగ్నములును శుభము లగ్నమునకు ౧౨వయిల్లు గ్రహరహితముగా నుండవలయును.

## నిషేకము

శు ౩, ౫, ౭, ౧౦ బ ౩, ౫, ౭, ౧౦ తిథులును సో, బు, గు, శు వారములును అశ్వి, రో, ఉఫ, హ, స్వా, అనూ, మూ, ఉషా, శ్ర, శ, ఉభా, రే నక్షత్రములును వృష, సింహ, వృశ్చి కుంభ లగ్నములు శుభము లగ్నస్థానము గ్రహరహితముగా నుండవలెను.

## గర్భాధానము

శు ౩, ౫, ౭, ౧౦ బ ౨, ౩, ౫, ౭, ౧౦ తిథులును సో బు, గు శుక్ర వారములును రో, ఉఫ, హ, స్వా, అనూ, ఉషా శ్ర, శ, ఉభా నక్షత్రములును మీన, మిథున, సింహ, కన్య కుంభ, వృశ్చి, తుల, ధనుర్లగ్నములును శుభము లగ్నము గ్రహరహితముగా నుండవలయును.

## పుంసవనం

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩ పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦ తి

థులును ఆది, మంగ, గురు వారములును హ, చి, స్వా, అ
శ్వి, రో, మృ, పున, మూ, శ్ర, ధ, శ, పుష్య, ఆశ్లే, రే, ఉ, ఉ
షా-ఉభా నక్షత్రములును మిధు, మక, ధను, మీనలగ్నం
బులును శుభము లగ్నమునకు ౮ట గ్రహరహితముగా
నుండవలయును గర్భిణ్యాది ౩వమాసం శ్రేష్ఠము.

## సీమంతము

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩ పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦ తిథులును ఆది, మంగ, గురు, వారములును అశ్వి, మృ, పున, పుష్య, ఉఫ, హ, చి, స్వా, అనూ, మూ, ఉషా, శ్ర, ధ, నక్షత్రములును మేష, ధను, మీనలగ్నములును శుభము లగ్నమునకు ౮ట గ్రహరహితముగా నుండవలయును ౮, ౯, ౭వ మాసములు శుభము.

## నామకరణము

శు ౩, ౫, ౭, ౧౦, ౧౧, ౧౨, ౧౩, పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦, తిథులును సో, బు, గు, శు వారములును అనూ, పున, మఖ, ఉఫ, ధ, శ, స్వా, శ్ర, రో, అశ్వి, మృ, రే, హ, పుష్య, నక్షత్రములును వృష, సింహ, వృశ్చి, కుంభ లగ్నములును శుభము లగ్నమునకు ౭ట గ్రహముండగూడదు బ్రా

స్నానములకు శిశుజననాది ౧౦ లేక ౧౨వ దినమందుమయి త్రులకు ౨౧ దినమునను నక్షత్ర విచారముచేయకనే నా మకరణము చేయవచ్చును. ఈదినములు తప్పినయెడల పక్రమముగా పైన జెప్పిన రీతిని చేయదగును.

## డోలారోహణము

### శిశువును ఉయ్యాలలో వేయుట

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, బ ౨,౩,౫,౭,౧౦, తిథులును సో, బు, గు, శు వారములును రో, హ ,మూ, ఉఫ,ఉషా,ఉ భా,వి, రే,పున,హ,చి, స్వా, అశ్వి. మృ, ఆర్ద్ర నక్షత్రములు ను వృష, మిథు, కట, కన్య, తు, ధ, మీనలగ్నములును శుభము లగ్నమునకు ౧౦ట గ్రహరహితముగా నుండవల యును శిశుజననాది ౨౧ ౨౨వ దినము శుభము తప్పిన ౧,౩, ౫వ మాసములలో పైక్రమముగా విచారించి చేయ దగును.

## అన్నప్రాశన

శు, ౩, ౫,౭,౧౦ ౧౩ బ ౨ ,౩ ౫,౭,౧౦ తిథులును సో, బు, గు, శువారములును అశ్వి,రో,మృ,పున,పుష్య,ఉఫ హ,చి,స్వా, అనూ,ఉషా, శ్ర, ధ శ ఉభా, రే నక్షత్రము

లును, వృష, మి, కట, ధ, మీ, కన్యలగ్నములును శుభము.
లగ్నమునకు ౧౦వ యిల్లు గ్రహరహితముగా నుండవలె
యును పురుషులకు ౬,౮,౧౦వ మాసమున్ను స్త్రీలకు
౫,౭,౯,వ మాసమున్ను శుభము.

## చెవులు కుట్టుట

శు ౩, ౫, ౭, ౧౦ బ ౨, ౩, ౫, ౭, ౧౦ తిథులును సో, బు, గు, శు వారములును అశ్వి, మృ, పున, పుష్య, హ, చి, స్వా, శ్ర, ధ, శ, రే, నక్షత్రములును వృష, మి, ధ, కట, కన్య, తుల, మీనలగ్నములును శుభము లగ్నమునకు ౮టగ్రహరహితముగా నుండవలెను శిశుజననాది ౧౦,౧౨,౧౬ దినమునైనను లేక ౬,౭,౮,వ మాసమందైనను రెండు ఝాములలోగా శుభము.

## కన్యకు ముక్కు కుట్టుటకు

పైతిథి వారములలో ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ, స్వా, నక్షత్రములయందు పూర్వాహ్ణమున శుభము

## చౌలము

శు ౩,౫,౭,౧౦,౧౩, తిథులును బహుళ పక్షమికూడను

అశ్వి,హ, చి,స్వా, పున,మృ, జ్యేష్ఠ,(శ్ర,ధ, శ, పుష్య న
క్షత్రములును సో,బు,గు శు, వారములును మేష,కట,సిం,
తుల,వృశ్చి, మీనలగ్నంబులును శుభము లగ్నమునకు
గ్రహరహితముగా నుండవలెను శిశువునకు ౩వసం॥
౫వసం॥ ఉత్తరాయనము శుభము.

## కేశఖండనము

### పుట్టు వెంట్రుకలు తీయుట

శు ౩,౫,౭, ౧౦, ౧౩ బ ౩, ౩, ౫, ౭, ౧౦ తిథులును సో,బు,గు,శు, వారములును అశ్వి,మృ,పున, పుష్య,హ, చి, స్వా, (శ్ర,ధ,శ, రే, నక్షత్రములును వృష, మిథు, కన్య, తు,ధ,మీ, లగ్నంబులును శుభము ఉత్తరాయనం మొదటి ఝామము ౧,౩,౫,౭ సం॥ శుభము.

## అక్షరస్వీకారము

### బడిలో వేయుట

శు ౩, ౫, ౭,౧౦, ౧౩ బ ౨,౩,౫,౭,౧౦, తిథులును సో, బు,గు,శు, వారములు అనూ, రే,హ, చి,స్వా,అశ్వి,(శ్ర, పున పుష్య నక్షత్రములును మేష,వృష,కట,సిం,తుల,వృశ్చి, మకర,కుంభ లగ్నములును ఉత్తరాయనము ౫,౭ సం॥ శుభము.

కొందరిమునుల మతమేమనగా పిల్లవానికి ౫ వ సం॥ ౫ వ మాసము ౫ వ దినమున తిథివార నక్షత్రములను విచారించకనే యక్షరస్వీకారము చేయవచ్చునని యభిప్రాయము.

## విద్యారంభము

---

### యితరవిద్యలనభ్యసించుట

శు ౩,౫,౭,౧౦,౧౧, పూర్ణిమ బ ౨,౩,౫,౭,౧౦, తిథులును ఆది,సో,బు,గు, శు వారములును అశ్వి,హ,చి,స్వా,మృ,ఆర్ద్రి,పున,పుష్య, అనూ,మూ, రే,శ్ర,ధ ఉఫ, ఉషా, ఉభా నక్షత్రములును కటక,తుల,మకర మేష లగ్నములును శుభము లగ్నమునకు ౮ట గ్రహరహితము అనధ్య యన దినముల శుభము యివిపంచాంగమున తెలియదగును.

నృత్యము సంగీతము ప్రారంభించుటకును శుభ దినములివ్వియే.

## ఉపనయనము

---

లోగా చెప్పబడిన యంశములతో శు ౩, ౫, ౭, ౧౦, ౧౩ బ ౩, ౫ తిథులును బు, గు, శు వారములును అనూ, అశ్వి, రే,మృ,స్వా,రో, ఉఫ, ఉషా,ఉభా, పున, పుష్య, శ్ర నక్షత్రములును ...

గ్నములును శుభము లగ్నమునకు ౮ట గ్రహరహితము గానుండవలెను వటువుకు తల్లిగర్భముతోనుండి యూరుమాసములు దాటిన ప్రసవమగువరకు యుపనయనము కూడదని పెద్దలు చెప్పిరి.

## వివాహము

లోగా చెప్పబడిన యంశములననుసరించి శు ౩,౫,౭,౧౦,౧౩ బ ౨,౩,౫,౭, ౧౦ తిథులును సో,బు,గు, శు వారములును మూ, అనూ, మృ, రో,హ, రే,స్వా,మఖ,ఉఫ,ఉషా, ఉభా నక్షత్రములును వృష,మిా,కట,కన్య,తుల, ధ, మిథునలగ్నములును శుభము లగ్నమునకు ౭వ యిల్లు గ్రహరహితముగనుండవలయును శుభ జామిత్రమని యనగా ౭వయింటిలో శుభగ్రహముండినను వివాహములు జరుగుచునేయున్నవి గాని విధిలేనిపక్షముగాని శ్రేయమైనదిగాదు లగ్నచంద్రుడు పనికిరాదు సగ్రహ చంద్రుడుండుటయు కూడదు.

## అగ్నిహోత్ర స్వీకారము

పంచాంగ శుద్ధదినమున శుభగ్రహవాసరమున రో, రేవ, పుష్య, జ్యే, మృ, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢా, ఉ

త్తరాభాద్ర నక్షత్రములయందు మేష, వృశ్చిక లగ్నము లలో అగ్నిహోత్ర స్వీకారము శుభము.

## వధూగృహ ప్రవేశము

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, బ ౨, ౩ ౫, ౭, ౧౦, తిథులును సో, బు, గు, శు, వారములును మృ, ధ, ఉఫ, ఉభా, పున, పు వ్య, రో, అనూ. అశ్వి. హ, నక్షత్రములును వృష, మిథు, క ట, తుల, ధను, మీనలగ్నములును శుభము లగ్నమునకు ౧౨ట గ్రహరహితముగా నుండవలెను. గోధూళిసమయ ము మిక్కిలిశుభము.

## కంచుక ధారణ

శు ౩,౫,౭,౧౦,బ ౩,౫,౭,౧౦, తిథులును బు, గు, శు, వారములును అశ్వి. చి, రే, పుష్య, అనూ, ఉప, ఉషా, ఉభా, హ, స్వా, నక్షత్రములును వృషా మిథు, కట। కన్యా. తుల, ధను, మీనలగ్నములును శుభము పూర్వాహ్ణమనగా రెండుఝా ములలో గాశుభము.

## నవవస్త్ర ధారణ

శు ౨,౩,౫,౭,౧౦,౧౧,౧౩, పూర్వము బ, ౨,౩,౫, ౭

౧౦ తిథులును బు, గు, శు వారములును హస్త, ఉ.ఫ, ఉ.షా, ఉ
భా, స్వా, పున, పుష్య, అనూ, చి, రో, రేవతీనక్షత్రములును
వృష, మిథు, కట, కన్య, మక, కుంభ లగ్నములును శుభము
లగ్నమునకు 8 వ యిల్లు గ్రహరహితము గావలెను.

## యాత్ర

## ప్రయాణము

---

లోగా చెప్పబడిన యంశములతో శు ౨,౩,౫,౭,౧౦,
౧౩ బ ౨,౩,౫, ౭, ౧౦ తిథులును తూర్పునకు మంగళవార
ము దక్షిణమునకు సో, శనివారములును పడమరకు బుధగు
రువారములును ఉత్తరదిశకు ఆది శుక్ర వారములు శుభము
మృ, అశ్వి, పున, పుష్య, హ, అనూ, శ్ర, మూ, ధ, రే,నక్ష
త్రములును మేష, కట, తుల, మకరలగ్నములు శ్రేష్ఠము
మిథు, కన్య, ధను, మీనలగ్నములు మధ్యమము స్థిరలగ్న
ములైన వృష, సిం, వృశ్చి, కుంభములు పనికిరావు అర్ధరా
త్రికూడదు ఆనందాదియోగముల వశ్యముగా చూడవల
యును లగ్నమునకు భంగము గలిగినయెడల పరస్థలముచేసి
రాజులు దశ రాత్రులును యితరులు పంచరాత్రులును సహ
జముగా త్రిరాత్రములలో ప్రయాణముచేయనొప్పును.

## ఉద్యానవనం(తోట).

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦, తిథులును సో, బు, గు, శు వారములును అశ్వి, పుష్య, హ, మృ, అనూ, మూ, నక్షత్రములును వృ, సిం, వృశ్చి, కుంభ, లగ్నములును శుభము లగ్నమునకు ౮ట గ్రహరహితముగా నుండవలయును.

## భావులు-చెఱువులు-త్రవ్వుట.

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, పూర్ణిమ బ ౩, ౫, ౭, ౧౦, తిథులును సో, బు, గు, శు వారములును రే, ఉభా, హ, అనూ, మఖ, శ్ర, రో, పుష్య, మి, నక్షత్రములును మీన, కట, మక, లగ్నములును శుభము లగ్నమున చంద్ర శుక్రులుండుట శ్రేష్ఠము లగ్నాదినాలుగు రాసులు గ్రహరహితముగా నుండవలెను చెఱువులు కుంటలు ఆగడ్తలు కూడా సీముహూర్తముల యందు ప్రారంభించుట శ్రేష్ఠము రాహువు క్రూరగ్రహమైనను జలగ్రహము గనుక లగ్నముననుండవచ్చును జలరాసులు జగ్రహములు సాజ్ఞభాగలో సూచించియున్నవి.

## దత్త పుత్రతకు

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭,

౧౦, తిథులును ఆది, మంగ, గు, శు, వారములును హ,
౩, స్వా, వి, అను, అశ్వి, ధ, పుష్య, నక్షత్రములును వృ
శ్చి, కుంభ, ములుకూడవు సింహ, వృష, లగ్నములు శ్రే
ష్ఠము లగ్నమునకు ౮టగ్రహముండకూడదు.

## వేదారంభము

శు ౩, ౫, ౭, ౧౦, తిథులును (బహుళపముపనికిరాదు) బు, గు, శు, వారములును శ్రేష్ఠము, ఆది, సో, వారములు మధ్యమము హ, అశ్వి, శ్ర, పుష్య, స్వా, అనూ, చి, పున, ఆర్ద్ర, పుషా, మూ, ఉఫ, ఉషా, ఉభా, రో, రే, నక్షత్రములును వృష, తు, మిథు, కన్య, ధను, మీనలగ్నములు శ్రేష్ఠములు సిం, కట, లుమధ్యమము లగ్నమునకు ౮టగ్రహరహితముగా నుండవలెను.

## గాంధర్వవివాహము.

స్త్రీపునర్వివాహమనగా చీరె, రవికె, యనుపెండ్లి భేదముకూడా తెలియనగును శు ౩, ౫, ౭, ౧౦, ౧౩, పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦, తిథులును ఆది, సో, బు, గు, శు వారములును మూ, అనూ, మృ, రో, హ, రే, స్వా, మఖ, ఉఫ, ఉషా, ఉభా, నక్షత్రములును వృష, మీ, కటౡ

కన్య, తుల, ధ, మిథునలగ్నములును శుభము లేక, నింకొకవి
థము సూర్యనక్షత్రము మొదలు దినసక్షత్రము వరకునెంచ
౩ మరణం, ౩ ధనం, ౩ మరణ, ౩ మరణ, ౩ పుత్రలాభము,
౩ మరణం, ౩ దుర్బలం, ౨ లక్ష్మి, ౩ శుభం యీరీతినచూ
చి ఫలదాయకమైన నక్షత్రమున వివాహమాడదగును గు
రు, శుక్ర, మాఢ్యముతో నవశ్యము లేదు లగ్నమునకు ౭వ
యిల్లుగ్రహరహితముగా నుండవలెను యీనాటిరాత్రికి ని
షేక మవశ్యముగా చేయవలెను.

## సకలదేవతాప్రతిష్ట.

శు ౩, ౫, ౭, ౧౦, ౧౨, ౧౩ పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭, ౧౦ తిథులును సో, బు, గు శు వారములును శ్ర, ధ, శ, ఉఫ, ఉషా, ఉభా, అనూ, పున, హ, చి, రే, మృ, అశ్వి, రో నక్షత్రములును వృష, సిం, వృశ్చి, కుంభ లగ్నములును శుభము ఉత్తరాయనం శుక్లపక్షం శ్రేష్ఠము విశేషాంశములు తెలియగోరువారు శిల్పిశాస్త్రమును జూడవలయును సాధారణాంశములు మాత్రమిక్కడ చూపించబడినవి.

## సకలఫలవృక్షస్థాపన హాలకర్మయు.

శు ౩, ౫, ౭, ౧౦, ౧౩ పూర్ణిమ బ ౨, ౩, ౫, ౭,

గు, తిథులును సో, బు, గు, వారములును రే, ఉఫ, ఉషా, ఉభా, రో, పుష్య, హ, పున, మూ, స్వా, శ, అశ్వి, మఖ, అనూ, నక్ష(త్రములును కన్య, కట, మిధు, వృష, మీా, మ, లగ్నములును, శుభము (క్రొత్తనాగలికట్టుట విత్తనము చల్లుటకును శుభము.

## (ప్రత్తి చేను వేయుటకు.

శుభ తిథిని ఆది. గురు వారములయందు పున, భర, హ, పుష్య, స్వా, అశ్వి, రే, మూా, మృ, నక్ష(త్రములలో వృష, మీా, కట, లగ్నంబులయందు (ప్రత్తి చల్లిన సమృద్ధిగా ఫలించును.

## సెనగ పెసలు మినుములు వగైరాలు.

శుభతిథిని బు, గు, శు వారములలో మూా, ఉఫ, ఉషా, ఉభా, (శ, మృ, పున, ధ, రే, రో, అనూ, స్వా, నక్ష(త్రములయందు కట, ధను, తుల, వృష, సిం, వృశ్చి, కుంభ లగ్నములయందు సెనగ, పెసలు, మినుములు, గోధుమ, కంది, బొబ్బెర, నువ్వులు, మొదలైనవి విత్తిన సమృద్ధిగా ఫలించును.

## ఉల్లి మొదలయినగడ్డలచేను.

శుభతిథియందు ఆది, సోమ, గురువారములయందు రే, అశ్వి, అనూ, స్వా, శ, పున, జ్యే, శ్ర, పుష్య, మూ, హ, ఉఫ, మృ, నక్షత్రములలో మక, మీన, వృశ్చి, ధను, కుంభ, సిం, లగ్నములయందు గడ్డజాతియైన వుల్లి, చేమ, కంద, ఆలుగడ్డ మొదలయినవి విత్తినసంపూర్ణముగాఫలించును.

## విత్తనపు కట్టుకు

సెనగ, పెసలు, మినుములు, గోధుమ, యవ, కంది, బొబ్బెర, మొదలయిన ధాన్యాదుల విత్తనపుకట్టుకు మూల, ఉఫ, ఉషా, ఉభా, అనూ, విశా, మఖ, శ్ర, రే, పుష్య, యీనక్షత్రముల ఆది, సో, గు వారములలో విత్తనములు జాగ్రతచేశివుంచుటలో విత్తనము చెడకుండగనుండును. గనుక యీనక్షత్రములయందు జాగ్రతచేయుటలాభకరము.

## సర్వబీజావాపనము

ఆదిత్యవారమున సింహాలగ్నమందు సకలవిత్తనము

వెదచల్లవచ్చును. (పగలుగా నుండవలెను) సోమవారము న మిధున లగ్నమందు పుష్పవృక్షములును. మంగళవారమున మేష, వృశ్చికములలో కొఱ్ఱిధాన్యమును బుధవారమున మిధునకన్యలయందు పోకచెట్లతోటలును గురువారమున ధనుర్మీనములలో మామిడి మొదలైన ఫలవృక్షములును శుక్రవారమున తుల, వృషభములలో మల్లెమొదలగున తెల్లని పుష్పవృక్షములును శనివారమున మకర కుంభములలో నువ్వులు మొదలైన నల్లనిధాన్యాదులును (పగలు) వెదచల్లవచ్చును. చెడక ఫలించును.

## క్రొత్తసొమ్ము బెట్టుకొనుటకు

### గొడుగును

ఉభయపక్షములలో ౧, ౪, ౬, ౮, ౧౪ తిథులును అమావాస్యనువిడిచి ఆది, మంగ, గురు, శుక్ర, బుధవారములయందును చి, శ్ర, హ, మృ, అశ్వి, శ, రో, అనూ ఉత్తరనక్షత్రములయందును వృష, మిధు, కన్య, తుల, ధను, మీనలగ్నములయందును క్రొత్తసొమ్ము బెట్టుకొనుట శుభమగును. క్రొత్తగొడుగు దాల్చుటయును మంగళమగును.